# స్వర్గాన్ని కోరుకునేందుకు ఉద్దేశించబడిన కొన్ని ప్రార్థనలు

## అంశం : 415

**స్వర్గాన్ని ప్రసాదించమని అల్లాహ్‌ను వేడుకునేందుకై ఉద్దేశించబడిన కొన్ని ప్రార్థనలు క్రింద పేర్కొనబడుతున్నాయి :**

**(1) "అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మినల్ ఖైరి కుల్లిహీ ఆజిలిహీ వ ఆజిలిహీ మా అలిమ్‌తు మిన్‌హు వ మాలమ్ అఅ్‌లమ్ వ అఊజుబిక మినష్షర్రి కుల్లిహీ ఆజిలిహీ వ ఆజిలిహీ మా అలిమ్‌తు మిన్‌హు వ మాలమ్ అఅ్‌లమ్ అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఖైరి మా సఅలక అబ్‌దుక వ నబియ్యుక వ అఊజుబిక మిన్ షర్రి మా ఆజ బిహీ అబ్‌దుక వ నబియ్యుక అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ జన్నత వ మా ఖర్రబ ఇలైహా మిన్ ఖౌలిన్ ఔ అమలి (వ్వ అఊజుబిక మినన్నారి వ మా ఖర్రబ ఇలైహా మిన్ ఖౌలిన్ ఔ అమలి (వ్వ అస్అలుక అన్ తజ్అల కుల్ల ఖజాఇ ఖజైతహూ లీ ఖైరా"[1] (సహీహ్)**

తర్జుమా : "ఓ అల్లాహ్! నేను త్వరగా చేకూరే లేదా ఆలస్యంగా చేకూరే, నాకు తెలిసిన లేదా నాకు తెలియని అన్ని రకాల మంచిని నీ నుంచి కోరుతున్నాను. అలాగే నేను త్వరగా జరిగే లేదా ఆలస్యంగా జరిగే, నాకు తెలిసిన లేదా నాకు తెలియని అన్నిరకాల చెడుగుల నుంచి నీ రక్షణ కోరుతున్నాను. ఓ అల్లాహ్! నీ నుంచి నీ దాసులు మరియు ప్రవక్త(స) కోరిన ప్రతి మంచినీ కోరుతున్నాను. అలాగే నీ దాసులు మరియు ప్రవక్త(స) కోరినట్లుగానే ప్రతి చెడుగు నుంచి రక్షణ కోరుతున్నాను. ఓ అల్లాహ్! నేను నీ నుంచి స్వర్గాన్ని కోరుతున్నాను. అలాగే స్వర్గానికి చేరువ చేసే వాక్కును, ఆచరణను కోరుతున్నాను. ఓ అల్లాహ్! నరకాగ్ని నుంచి నేను నీ రక్షణ కోరుతున్నాను. అలాగే నరకాగ్నికి చేరువ చేసే వాక్కు నుంచి మరియు ఆచరణ నుంచి నీ రక్షణ కోరుతున్నాను. ఓ అల్లాహ్! నీవు నా కొరకు నిర్ణయించిన విధిని నా కొరకు ఉత్తమమైనదిగా మలచవలసిందిగా నిన్ను అభ్యర్థిస్తున్నాను."

**(2) "అల్లాహుమ్మఖ్‌సిమ్ లనా మిన్ ఖష్‌యతిక మా తహూలు బిహీ బైననా వ బైన మఆసీక వ మిన్ తాఅతిక మా తుబల్లిగునా బిహీ జన్నతక వ మినల్ యఖీని మా తుహవ్విను బిహీ అలైనా ముసీబా తిద్దున్‌యా వ మత్తిఅ్‌నా బిఅస్మాఇనా వ అబ్‌సారినా వ ఖువ్వతినా**

**మా అహ్ యైతనా వజ్అల్‌హుల్ వారిస మిన్నా వజ్అల్ సారనా అలా మన్ జలమ్‌నా వన్‌సుర్‌నా అలా మన్ ఆదానా వలా తజ్అల్ ముసీబతునా ఫీ దీనినా వలా తజ్అలిద్దున్‌యా అక్బరు హమ్మినా వలా మబ్లగ ఇల్మినా వలా తుసల్లిత్ అలైనా మల్లా యర్‌హమ్‌నా"** [2] **(సహీహ్)**

తర్జుమా : "ఓ అల్లాహ్! మాకు, మా పాపాలకు నడుమ అడ్డంకిగా ఉండగలిగేంతటి భీతిని మాకు ప్రసాదించు. అలాగే మమ్మల్ని స్వర్గానికి చేరవేయగలిగేంతటి సామర్థ్యాన్ని మాకు ప్రసాదించు. అలాగే ప్రాపంచిక కష్టాలను సహించటానికి సరిపోయేంతటి విశ్వాసాన్ని మాకు ప్రసాదించు. ఓ అల్లాహ్! నీవు మమ్మల్ని సజీవంగా ఉంచినంత వరకు మాకు మా చెవులు, కళ్ళు, ఇంకా ఇతర శక్తుల ద్వారా ప్రయోజనాన్ని చేకూర్చు. అలాగే ఆ ప్రయోజనానికి మమ్మల్ని వారసులుగా చేయి. (అనగా జీవితాంతం మా జ్ఞానేంద్రియాలను ఆరోగ్యంగా ఉంచు). మా పై దౌర్జన్యం చేసే వ్యక్తిపై నీవు ప్రతీకారం తీర్చుకో. అలాగే శత్రువుల విషయంలో మాకు సహకరించు. ధర్మం విషయంలో మా పై కష్టాన్ని అవతరింపజేయకు. ఇహలోకాన్ని మా సర్వోన్నత లక్ష్యంగా చేయకు. అలాగే ఇహలోకాన్ని మా జ్ఞానపు గమ్యంగా చేయకు. అలాగే మా పై కరుణ చూపని వ్యక్తి బారిన మమ్మల్ని పడనీయకు."

**(3) "అల్లాహుమ్మ ఇన్నా నస్అలుక మూజిబాతి రహ్మతిక వ అజాఇమ మగ్ఫిరతిక వల్ గనీమత మిన్ కుల్లి బిర్రి c వల్ ఫౌజ బిల్ జన్నతి వన్నజాత మినన్నార్."** [3]

తర్జుమా : "ఓ అల్లాహ్! మేము నీ నుంచి నీ కారుణ్యాన్ని పొందేందుకు దోహదపడే సాధనాలను, నీ మన్నింపుకు దోహదపడే సాధనాలను, ప్రతి మంచిలో భాగస్వామ్యాన్నీ కోరుతున్నాము. ఓ అల్లాహ్! మేము నీ నుంచి స్వర్గాన్ని పొందడంలో విజయాన్ని, నరకాగ్ని నుంచి విముక్తిని కోరుతున్నాము."

**(4) "అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక అన్ తర్‌ఫఅ జిక్‌రీ వ తజఅ విజ్‌రీ వ తుస్‌లిహ అమ్‌రీ వ తుతహ్హిర ఖల్బీ వ తుహస్సిన ఫర్‌జీ వ తునవ్విర ఖల్బీ వ తగ్‌ఫిరలీ జంబీ వ అస్అలుకద్దరజాతిల్ ఉలా మినల్ జన్నహ్"** [4]

తర్జుమా : "ఓ అల్లాహ్! నా స్మరణను ఉన్నతంగా మలచమని, నా బరువును తేలికపరచమని, నా పరిస్థితులను చక్కదిద్దమని, నా హృదయాన్ని పరిశుద్ధం కావించమని, నా మర్మావయవాన్ని రక్షించమని, నా హృదయాన్ని కాంతిమయం కావించమని, నా పాపాలు క్షమించమని అభ్యర్థిస్తున్నాను. అలాగే స్వర్గంలో మహోన్నత స్థాయిని నీ నుంచి అర్థిస్తున్నాను."

**(5) "అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ జన్నత వస్తజీరు బిక మినన్నార్"[5]**
**(హసన్)**

తర్జుమా : "ఓ అల్లాహ్! నేను నిన్ను స్వర్గాన్ని అర్థిస్తున్నాను. అలాగే నరకాగ్ని నుంచి రక్షణ కోరుతున్నాను." (ఈ వాక్యాన్ని మూడుసార్లు పఠించాలి)

---

**అథః సూచికలు :**

1. సహీహ్ సునన్ ఇబ్నె మాజహ్, లిల్ అల్‌బానీ, అల్ జుజ్ఉస్సానీ, హదీస్ నెం : 3102
2. సహీహ్ జామిఉత్తిర్మిజీ, లిల్ అల్‌బానీ, అల్ జుజ్ఉస్సాలిసు, హదీస్ నెం : 2730
3. ముస్తద్‌రిక్ హాకిమ్ 1 / 525
4. ముస్తద్‌రిక్ హాకిమ్ 1 / 520
5. అద్దుఆఉ మినల్ కితాబి వస్సున్నహ్, పేజీ నెం : 88